
# "సీతాపతీ... చిప్పే గతి"




పొన్నాడ సత్యప్రకాశరావు

"సార్... మీ కోసం ఎవరో వచ్చారు" ప్యూన్ అప్పారావు పిలుపుతో చూస్తున్న ఫైలు ప్రక్కన పెట్టి 'రమ్మనమను' అన్నాడు సీతాపతి. "ఎవరా!" అనుకుంటూ....

"కంగ్రాట్యులేషన్స్... సీతా... సారీ సీతాపతిగారు" అంటూ లోనికి వచ్చాడు శ్యాంబాబు....

'షేక్‌హాండ్' పుచ్చుకొంటూ కూర్చోమని "దేనికో" అన్నాడు సీతాపతి.

"దేనికేమిటి ప్రమోషన్ వచ్చిందటగా... ఛాంబర్ బాగానే ఉంది" అన్నాడు ఛాంబర్ నలువైపులా చూస్తూ...

"ఓ... అదా... ప్రమోషన్ వచ్చి నాలుగు నెలలయ్యింది."

"అయినా నేను కలవడం ఇప్పు డేగా...నాకు క్రొత్తగా..ఎలా ఉంది జాబ్."

"ఏముంది.... పెరిగిన జీతం తక్కువ.... పెట్టిన బాధ్యత ఎక్కువ... ఒక్కరోజు కూడా సెలవు దొరకటం లేదు."

ఇలాంటి 'పిచ్చాపాటి' మరో రెండు నిముషాలు సాగాక శ్యాంబాబు ఎదురుగా ఉన్న గ్లాసుడు నీళ్ళు త్రాగి "నీళ్ళు నమలడం" మొదలు పెట్టాడు.

గమనించిన సీతాపతి "ఏదో పనిమీద వచ్చినట్లున్నారు?" అన్నాడు. "అదే... చిన్న పని పడే వచ్చాను" అన్నాడు కొద్దిగా నానుస్తూ....

సీతాపతి బుర్ర చురుకుగా ఆలోచించసాగింది. తనకి సెక్షన్ ఆఫీసర్‌గా ప్రమోషన్ వచ్చి నాలుగు నెలలయ్యింది.... ఆత్మీయులు, మిత్రులు అందరూ వెంటనే అభినందనలు తెలిపారు.... శ్యాంబాబు... ఆత్మీయుడూ కాదు... మిత్రుడూ కాదు.... పరిచయస్తుడు అంతే. ఆ స్థాయి దాటి ఎదగలేదు. వారి మధ్య బంధం... కారణం శ్యాంబాబు ప్రవర్తనే... శ్యాంబాబు, సీతా పతి ఇదివరకు ఒకేచోట పని చేసేవారు. ప్రమోషన్ మీద సీతాపతి అదే పట్టణంలోని వేరే యూనిట్‌కు ఇన్‌చార్జిగా వచ్చాడు. శ్యాంబాబు మీద సీతాపతికి సదభిప్రాయం లేదు... క్రమశిక్షణ లేని మనిషని శ్యాంబాబుకి దూరంగా ఉంటాడు సీతాపతి. అయితే శ్యాంబాబు వలన సీతాపతికి ఇప్పటి వరకూ ఎటు వంటి ఇబ్బందీ కలుగలేదు వ్యక్తిగతంగా, వాళ్ళూ వీళ్ళూ చెప్పినవే తప్ప.

"చెప్పండి... వాట్ కెన్ ఐ డూ ఫర్ యూ?" అడిగాడు సీతాపతి.

"అర్జెంటుగా... ఓ అయిదువేలు కావాలి... సర్దగలరా?" గొంతులోని మాట కక్కేశాడు శ్యాంబాబు.

అలాంటిదేదో ఊహించిన సీతా పతి 'ఎందుకో' అన్నాడు.

"మా నాన్నగారికి బాగోలేదు. హాస్పిటల్లో చేర్పించాం. క్రెడిట్ సొసైటీ లోన్ రావాలి. ఓ పదిరోజులు ఆలస్యమయ్యేటట్లు ఉంది. ఈ లోగా అర్జెంటుగా ఇలా.. అవసర మొచ్చింది" చెబుతున్నాడు.

మెడికల్ ఎమర్జెన్సీలు చెప్పి రావు కదా పాపం అనుకున్నాడు సీతాపతి. శ్యాంబాబుకి సాయం చేయొచ్చా వద్దా అనేది మీమాంస. తనకి ప్రమోషన్ వచ్చిందని తెలుసు... కనీసం ఫార్మల్‌గా అప్పుడే అభినందనలు చెప్పొచ్చు, తెలుప లేదు... ఇక్కడకొచ్చి నాలుగు నెలలయినా వచ్చి పలుకరించలేదు.... ఇప్పుడు అవసర మొచ్చింది కాబట్టి మాట కలప డానికి 'కంగ్రాట్స్' చెబు తున్నాడు అంటే అతని సైకాలజీ ఎలాటిదో అంచనా వేయొచ్చు ఎవ్వరైనా. ఇక్కడ కంగ్రాట్యులేషన్స్ వెంటనే చెప్పాలా.... అలా చెబితేనే సాయం చేయాలా అనేది కాదు ప్రశ్న... అతని నైజం అంతే... అవసరం పడితేనే మాట్లాడతారు కొందరు... రక రకాల మనుష్యులు.

టేబుల్ మీద పేపర్ వెయిట్ త్రిప్పుతూ ఆలోచిస్తున్న సీతాపతి చేయి మీద చేయి వేస్తూ చెప్పాడు శ్యాంబాబు... "ప్లీజ్... బాస్...పది పదిహేను రోజుల్లో ఇచ్చేస్తాను.. లేదనకు... ఫాదర్‌కి సీరి యస్‌గా ఉంది.... మా అమ్మ గొలుసు తాకట్టు పెట్టిన డబ్బులు అయి పోయాయి.." అంటూ బాధలు ఏకరువు పెడుతున్నాడు శ్యాంబాబు.

ఎలా తిరస్కరించాలో అర్థం కాలేదు సీతాపతికి. చాలా సున్నితమైన పరిస్థితి. తన దగ్గర అమ్మాయి కాలేజీ టర్మ్ ఫీజుకని ప్రోగు చేసి పెట్టుకొన్న డబ్బుంది..... ఫీజు కట్టడానికింకా టైముంది. పది రోజుల్లో ఇచ్చేస్తానంటున్నాడుగా...ఇప్పుడు ఇస్తే.. ఏదో సాయం చేసినట్టవుతుంది... తండ్రి ప్రాణంమీద కొచ్చిందని వాపోతున్నాడు...ఆదుకొంటే ఆ తల్లి దీవెనలు దక్కుతాయి..." ఆలోచిస్తున్నాడు సీతాపతి.

"డౌటు వద్దు బాసు... మేగ్జిమమ్ పదిహేను రోజుల్లో ఇచ్చేస్తాను" ప్రాధేయ పడుతున్నాడు శ్యాంబాబు....

"ష్యూర్" అడిగాడు సీతాపతి.

"మదర్ ప్రామిస్"

"సరే!మధ్యాహ్నం వస్తే ఇస్తాను."

"థ్యాంక్స్ బ్రదర్..." అని సెలవు తీసుకొని వెళ్ళిపోయాడు శ్యాంబాబు.....

మనీ రిలేషన్స్ మనుషుల నైజాలకి అద్దం పడతాయి. అర్థం దగ్గరే ఎన్నో అపార్థాలు కలుగుతాయి అయినవాళ్ళ మధ్య కూడా.

సాయంత్రం సీతాపతి ఆఫీసు క్లోజ్ చేస్తున్నప్పుడు వచ్చాడు శ్యాంబాబు. లంచ్‌టైంలో ఇంటి నుంచి వచ్చిన అయిదువేలు ఇచ్చి బయటకు నడిచాడు సీతాపతి. వెనకాలే శ్యాంబాబు అతనిని పొగుడుతూ స్కూటర్ వెనకాలే ఎక్కాడు.." ఏంటి బాసు... ఇంక ఈ పాత స్కూటర్.. ప్రమోషన్ వచ్చిందిగా... బైక్ తీయి" శ్యాంబాబు సలహా.

"ఇది అమ్మితే అయిదువేలు కూడా రాదు. బైక్ కొనాలంటే ఏభైవేలు కావాలి... ప్రమోషన్ వస్తే ఓ ఇంక్రిమెంట్ కలుస్తుంది..... అంతలోనే ఒరిగేది ఏముంది.... అయినా ఈ వయసులో దీంతో నా పని నడుస్తోందిగా... మావాడు బైక్ కావాలంటున్నాడు సంవత్సరం నుంచి... డబ్బులు సర్దుబాటు గాక కొనటం లేదు. ఏదో ఒకటి చెప్పాలి కాబట్టి క్యాంపస్



ఆచార్య నాగార్జునవిశ్వ విద్యాలయంలో ఆగస్టు 3న జరిగిన స్నాతకోత్సవంలో శ్రీ కత్తి పద్మారావుకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేస్తున్న యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ వి. బాలమోహన్‌దాస్.



బరంపురంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి కళ్యాణమండపంలో తెలుగు వికాసం కార్యక్రమంలో తుర్లపాటి రాజేశ్వరిని సత్కరిస్తున్న అధికార భాషా సంఘం అధ్యక్షులు శ్రీ ఎ.బి.కె.ప్రసాద్, బరంపురం శాసన సభ్యులు డా॥ రమేష్‌చంద్ర చేపట్నాయక్‌లు చిత్రంలో ఉన్నారు.

ఇంటర్వ్యూలో సెలక్ట్ అయితే కొంటానని చెప్పాను" వివరించాడు సీతాపతి.

"బాస్ టీ త్రాగుదామా?"

"సరే... పద" అని స్కూటర్ పార్క్ చేశాడు సీతాపతి. "బాబూ! డబ్బులు పోయాయి బాబు ! ఊరెళ్ళాలి... కాస్త సాయం చేస్తే వెళ్లిపోతానంటూ చంకలో పిల్లతో ఒకామె వారిని సమీపించింది. ఆమె మొహంలోకి చూశాడు.... దీనంగా ఉంది... జేబులో చేయిపెట్టి చిల్లర కాయిన్స్ తీశాడు... రూపాయి, అయిదు రూపాయల కాయిన్స్ ఉన్నాయి. అయిదు రూపాయల కాయిన్ చేతిలో పెట్టి టీస్టాల్ లోకి నడిచాడు.

"అదేంటి గురూ ! వీళ్ళవన్నీ నాటకాలు, రూపాయి కాసు వేస్తే పోలా వేయాలనుకొంటే... అసలు వీళ్ళని వాళ్ళ ఊరు కనుక్కొని టిక్కెట్ తీసి బస్సెక్కిస్తానంటే పారిపోతారు. ఇలాంటి వాళ్ళను ఎంకరేజ్ చెయ్యకూడదు" టీ త్రాగుతూ అన్నాడు శ్యాంబాబు.

శ్యాంబాబు మొహంలోకి సూటిగా చూస్తూ "ఎవరిని నమ్మాలో అర్ధం కావటంలేదు. అయినా మనం వేసేది ఓ రూపాయి. మహా అయితే పది రూపాయలు. దానికిగాను యక్షప్రశ్నలు అనవసరం. వాళ్ళకి నిజంగా కావలసినది తెలుసుకున్నా అంతా నువ్వు ఇవ్వలేవుగా. ఇవ్వదల్చుకొంటే ఇవ్వడం లేదా తప్పించుకోవడం" అన్నాడు సీతాపతి. శ్యాంబాబు మొహం చిట్లించుకొని మాట మార్చాడు.

సీతాపతి మధ్యాహ్నం శ్యాంబాబు వెళ్ళిన వెంటనే తన మిత్రుడు రమేష్‌కి ఫోన్ చేసి శ్యాంబాబు డబ్బు అడిగిన సంగతి చెప్పాడు. ఆ సంభాషణ గుర్తుకు వచ్చింది. రమేష్‌కి శ్యాంబాబు బాగా తెలుసు.

'నువ్వు కమిట్ అయ్యావా?' అడిగాడు రమేష్. "ఫాదర్ సీరియస్.. అంటే ఇస్తాననేశాను" అన్నాడు సీతాపతి.

"వాళ్ళ ఫాదర్ జబ్బుతో ఉన్న మాట నిజమే. కానీ ఆ వంకతో ఇప్పటికి మా అందరి దగ్గరా ఎంతో కొంత నొక్కాడు. ఇక్కడ ఇంక అప్పు పుట్టదని తెలుసుకొని నీ దగ్గరకు వచ్చాడు... సరే కమిట్ అయ్యావు కాబట్టి జాగ్రత్తగా డీల్ చెయ్యి" మొహమాటాలు వద్దు... ఇవ్వక పోవటమే మంచిది' అని తేల్చి చెప్పేశాడు రమేష్.

కానీ ముందుగా మాట ఇచ్చిన కారణంగా ఇవ్వక తప్పలేదు సీతాపతికి.

✿ ✿ ✿

శ్యాంబాబు అప్పు తీసుకొని పదిహేను రోజులు గడిచి పోయాయి.... ఉలుకూ పలుకూ లేదు. ఇంకో పదిహేను రోజులు చూసి శ్యాంబాబు దగ్గరికి వెళ్ళాడు... "సారీ గురూ ! లోన్ వచ్చింది కానీ అది కూడా మందులకే ఖర్చు అయిపోయింది. నీ దయ వలన నాన్న కోలుకున్నాడు. ఇంక మందుల ఖర్చు తప్పింది. నీ డబ్బు పదిహేను రోజులలో ఇచ్చేస్తాను" అన్నాడు. చేసేది ఏమీ లేక ప్రావిడెంట్ ఫండ్‌లోంచి తీసుకొని అమ్మాయి ఫీజు కట్టాడు సీతాపతి.

✿ ✿ ✿

మరో నెల గడిచింది.

## కుట్రకాదు... కుతంత్రం లేదు

"ఏను మరణించుచున్నాడ
ఇట నశించు నా కోసం చెమ్మగిల్లు నయనమ్ము లేదు" - కృష్ణశాస్త్రి
కర్కశకాలం
కచ్చెకచ్చెగా వున్న జీవితాన్ని
కసిగా కొరుక్కు తింటోంది -
గాయాల్ని కడుక్కుంటూ
కన్నీళ్ళని తుడుచుకుంటూ
రక్తాన్ని ఒంపుకుంటూ
రేపటి నా శవయాత్రకు సన్నద్ధమౌతూ
నేనూ -
మండుటెండలో
పంక్చరుపడ్డ చక్రాలతోనైనా
గమ్యాన్ని చేర్చమని ఒత్తిడి
గాయాపడ్డవానిమీద అనేకానేక నిందల కిరీటాలు -
మూలుగ మూలాల్లో జన్యుపరివర్తన కుట్రకాదు
జీవన రక్తకాసారం ఘనీభవిస్తుండడంలో ఏ కుతంత్రమూ లేదు
విధి నా రక్తనాళాల చాళ్ళల్లో విత్తిన
కాన్సర్ విషపు మొక్క పాలీ సైథీమియా వీరా
ఏ బ్లాక్‌మెయిలు పర్యవసానమూ కాదు -
కలిసిరాని కాలానికి
కలిసి బతకడం భరించరాని బంధమైందా ?
పాడుపడ్డ వస్తువుని చూసినప్పటి అసహనం
పెట్టుబడి ధనస్వామ్య వ్యక్తివాద బుర్రలో పుట్ట వెట్టిందా?
కరుగుతున్న నా జీవితకాలపు మంచుగడ్డమీద
ఇంకా ఆగ్రహావేశాల అగ్ని కుంపట్లు రాజేసుడెందుకు?
ఆత్మవిద్రోహపు హిపోక్రసీల
సహజీవనయాన నటనలెందుకు?
"ముఝె మెరీ హాల్‌పే ఛోడ్‌దే
జో అఫ్‌సానా జిసే అంజామ్‌తక్ లానా న హోముమ్‌కిన్
ఉసే ఎక్ ఖూబుసూరత్ మోడు దేకర్ ఛోడునా అచ్ఛా"

**- డా॥ కాసుల లింగారెడ్డి.**

అటునుంచిఎటువంటి స్పందనా లేదు. మండిపోయింది సీతాపతికి. టైంకి ఇవ్వకపోగా కనీసం ఇవ్వనందుకు సారీ చెప్పి అశక్తతను వెలిబుచ్చినా ఒకలా ఉండేది. అది కూడా తను వెళ్లి అడిగితే తప్ప తనంతట తానుగా పెదవి విప్పటం లేదు.

✿ ✿ ✿

ఒకరోజు శ్యాంబాబు ఆఫీసుకే వెళ్ళి గట్టిగా అడిగాడు సీతాపతి.

"అదే ప్రయత్నంలో ఉన్నాను బాస్. మొన్న రడీ చేశాను. మా ఆవిడకి గైనిక్ ప్రాబ్లెమ్ వచ్చింది. చిన్న ఆపరేషన్ చేశారు. దానికి ఖర్చయిపోయింది. ఇదిగో ఈ నెలాఖరుకు ఖచ్చితంగా ఇచ్చేస్తాను.వెరీ సారీ. నీకు ఇబ్బంది కలిగిస్తున్నాను. కానీ ఏం చెయ్యను" అంటూ ప్రాధేయ పడ్డాడు శ్యాంబాబు. ఏమీ అనలేక రమేష్‌కి చెప్పాడు అవే మాటలు సీతాపతి.

"ఇలాంటి కథలు వాడి దగ్గర బోలెడుంటాయి" చెప్పిన కథ చెప్పిన చోట చెప్ప కుండా" అంటూ ఏదో హరికథ ఉంది కదా అలాగే వాడూనూ... ఏం చేస్తాం... చూద్దాం నెలాఖరన్నాడుకదా.." అన్నాడు.

ఆ నెలాఖరున కనబడలేదు శ్యాం బాబు. కనబడినప్పుడు షరా మామూలే.

"అలా కాదు గురూ ఈసారి వాడింటి కెళ్ళు ఇస్తానన్నరోజుకి" సలహా ఇచ్చాడు రమేష్ సీతాపతికి.

❀ ❀ ❀

అలాగే వెళ్ళాడు అతను ఇస్తానన్న రోజుకి సీతాపతి. చూడగానే కొద్దిగా ఖంగు తిన్నా, తేరుకుని సాదరంగా ఇంటిలోనికి ఆహ్వానించాడు. భార్యకి పరిచయం చేశాడు. కాఫీ తెప్పించాడు. మర్యాదలు బాగానే చేశాడు. ఇంటి వాతావరణం మామూలుగానే ఉంది. ఎక్కడా "బీద అరుపులు" ప్రతిబింబించటం లేదు. దగ్గు వినపడింది. తండ్రి అనుకొంటా... లోపలికి వెళ్ళి ఏవో మందుబిళ్లలు ఇస్తూ హడావుడి చేశాడు.

"ఏంటి మమ్మీ... ఇవాళ తాతయ్యకి డాడీ మందులు ఇస్తున్నాడు. ఏంటి విశేషం" అంటూ లోని నుంచి వచ్చిన కూతురు సీతాపతిని చూసి లోపలికి వెళ్ళిపోయింది.

సీతాపతికి విషయం అర్థ మయ్యింది. ఆ ప్రేమ అంతా తన ముం దన్నమాట.

శ్యాంబాబు బయటకు వచ్చి ఆ మాట ఈ మాట చెప్పి పదిరోజులలో సీతాపతి ఇంటికే తీసుకొచ్చి ఇచ్చేస్తా నన్నాడు శ్యాంబాబు.

❀ ❀ ❀

అంతే ! మరలా పత్తా లేదు. అయిదు వేలు తీసుకొని అప్పటికి సుమారు సంవత్సరం కావస్తోంది.

అదే విషయం రమేష్‌కి చెబితే "నీకెలా ఇస్తాడనుకొన్నావు.... మొన్ననే అమ్మాయికి నిశ్చితార్థం అయిందన్నాడు. వాడి పనులు, వాడి ఖర్చులు ఏమీ మానడు. మన డబ్బుతో అన్నీ కానిస్తాడు. ఇలాంటివాళ్ళ వలలో పడ కుండా ఉండటమే మార్గం. లేదా ఇంటి మీదకెళ్ళి కేకలు, రంకెలు పెట్టి నాలుగు పీకి దొరికింది తెచ్చుకోవడం రెండో మార్గం... అది మనవళ్ళ కాదు. రాతకోతలుంటే కోర్టుకెక్కడం" అనేశాడు.

❀ ❀ ❀

ఓరోజు అనుకోకుండా మార్కెట్‌లో ఎదురయ్యాడు శ్యాంబాబు. సీతాపతికి సిగరెట్, బైక్ పార్క్ చేసి ఏదో కొనడానికి షాపులోనికి వస్తూ సీతాపతిని చూసి ఓ వెర్రి నవ్వు నవ్వాడు.

నషాళానికంటింది సీతాపతికి.

"వాట్ శ్యాంబాబు. నీ పద్ధతేం బాగో లేదోయ్."

"లేదు... బాస్. అమ్మాయికి మంచి సంబంధం దొరికింది. రావలసిన డబ్బు ఉంది... అది రాగానే ఇచ్చేస్తాను" అన్నాడు.

"ఇవ్వాలనుంటే ఈ సిగరెట్లు, బైక్ మీద తిరుగుళ్ళు మానేసి ఉంటే నాకివ్వాల్సింది వడ్డీతో సహా ఇచ్చేసి ఉండేవాడివి ఈపాటికి" ఆవేశంగా అన్నాడు సీతాపతి.

"అమ్మాయికి పెళ్ళి..." ఏదో చెప్ప బోయాడు శ్యాంబాబు.

"పెళ్ళి చేస్తావో... మానుకుం టావో నాకు అనవస రం. ముందు నా డబ్బులిచ్చి అఘోరించు" కంట్రోల్ తప్పుతోంది సీతాపతికి.

"శుభకార్యం తలపెడితే అలా అశుభం మాట్లాడతావేమిటి. కొద్దిగా మర్యాదగా మాట్లాడు" అన్నాడు శ్యాంబాబు తోటి కస్టమర్లు తమవంకే చూస్తుండటంతో.

"మర్యాదా... నీకు మర్యాదా...." అనేశాడు సీతాపతి.

అంతకుముందు రోజు ఇంట్లో జరిగిన సంఘటన గుర్తుకొచ్చింది సీతాపతికి. కాలేజీ ఫీజు కట్టడానికి డబ్బులు తక్కువైతే గాజుల జత కోసం భార్య కూడబెట్టుకొంటున్న పదివేలు వాడేశాడు. తరువాత చూద్దాం అంటూ... దాంతో "అడిగిన వాళ్ళకళ్ళా వెనకా ముందు చూడకుండా ఇచ్చేస్తారు. ఆ మధ్యనా అంతే, ఎవరికో ష్యూరిటీ ఇచ్చారు. వాడు ఎగగొడితే మీరు కట్టుకున్నారు. వసూలు చేయటం మాత్రం చేతకాదు" అంటూ తిట్టిపోసింది భార్య.

"ఏం మర్యాదకేం తక్కువ. నీ డబ్బులు ఇస్తానంటున్నాను కదా" అన్నాడు శ్యాంబాబు పెడసరంగా.

"అంటే ఇవ్వనని కూడా అంటావా! ఇస్తాననే అంటావు. ఇవ్వవు"

"ఇచ్చేవులేవోయ్ బోడి అయిదువేలు.

సమస్యల్లో ఉన్న స్త్రీల కోసం
భూమిక హెల్ప్‌లైన్
(కేవలం ఫోన్ ద్వారానే)
సలహా, సమాచారం కోసం సంప్రదించండి
టోల్ ఫ్రీ నెంబర్
1800 425 2908
మీ వివరాలను గోప్యంగా ఉంచడం మా బాధ్యత
Our cause is supported by OXFAM

నాకు డబ్బులు రాగానే పారేస్తాను దానికోసం ఇలా బజార్లో అడుగుతావా మర్యాద లేకుండా" సిగరెట్ దమ్ములాగుతూ అన్నాడు శ్యాంబాబు.

సీతాపతి కోపం పట్టలేక శ్యాంబాబు ఫిల్ట్ పట్టుకున్నంత పని చేయబోయి తమా యించుకొన్నాడు.

వాళ్ళ గొడవ చూసిన షాపు ఓనరు "ఏంటి సార్... ఇద్దరూ ఉద్యోగస్తుల్లా ఉన్నారు. కొంచెం నెమ్మదిగా మాట్లాడుకోండి" అన్నాడు "బయటకు పోయి కొట్టుకుచావండి' అనే అర్థం వచ్చేటట్లుగా.

"ఆవేశపడకమ్మా... ఇస్తానన్నాను కదా. కొంచెం టైం కావాలి కూల్... కూల్" అని భుజంతట్టి వెళ్ళిపోయాడు శ్యాంబాబు.

హతాశుడయ్యాడు సీతాపతి.

సీతాపతి వాలకాన్ని చూసి మనిషిని అంచనా వేసిన షాప్ ఓనర్ "డబ్బులు చేయి దాటితే మనవి కావు. పుచ్చుకొన్నవాడు ఒక్కసారే తిరుగుతాడు. ఇచ్చినవాళ్ళు ఎన్నిసార్లు తిరగాలో అని ఊరకే అన్నారా? ఈ రోజులలో ఎవరినీ నమ్మకూడదు" అని సలహా ఇచ్చాడు.

బయటికి వచ్చి కొంతదూరం వచ్చాడో లేదో... ఏదో చిన్న గొడవ వినబడి అటుకేసి చూశాడు.

శ్యాంబాబు బైక్‌ని ఆపుచేసి తిడు తున్నాడో ఓ ధృడకాయుడు. శ్యాంబాబు ఏదో నచ్చచెప్పబోతున్నాడు. వ్యవహారం చూస్తుంటే వాడి దగ్గరా అప్పు చేసి తప్పించుకు తిరుగు తున్నట్లున్నాడు. పెద్ద పెద్ద మీసాలతో కండలు తిరిగి ఉన్న ఆ వ్యక్తి శ్యాంబాబును బైక్ మీద నుంచి క్రిందకి లాగి బైక్ ఎక్కి చక్కాపోయాడు" "అప్పు తీర్చి బైక్ పట్టుకెళ్ళు" అనడం వినబడింది సీతాపతికి. శ్యాంబాబు దగ్గరకు వెళ్ళి "ఇదే నీకు చెయ్యాల్సిన మర్యాద" అన్నాడు. "ఆ బైక్ ఇంకా నాది కాలేదు. బైక్ లోన్‌కి ష్యూరిటీ ఉన్నవాడు కట్టుకుంటాడు" అనేసి చక్కాపోయాడు శ్యాంబాబు. "తెగించినవాడికి..." అనే సామెత గుర్తుకు వచ్చింది సీతాపతికి. 'ఏం మనుషులో' అనుకొంటూ ఇంటి మొహం పట్టాడు. ఇంటి దారిలో ఓ చోట ఏదో మీటింగ్ జరుగుతోంది. అదంత బిజీ రోడ్డు కాదు. దాంట్లో సెంటర్‌లో స్టేజీ కట్టి మీటింగ్ పెట్టింది ఓ ప్రతిపక్ష పార్టీల కూటమి. రకరకాల జెండాలు ఎగురుతున్నాయి. ముందుకెళ్ళాలంటే మళ్ళా వెనక్కి వెళ్ళి చుట్టూ తిరిగి వెళ్ళాలి. మీటింగ్ అయిపోతున్నట్లుగా కనిపిస్తే కాసేపు వెయిట్ చేద్దాం. ఏం చెబుతారో విందాం అనుకొని అక్కడే స్కూటర్‌మీదే కూర్చొని వినసాగాడు. సారాంశం మామూలే. బడుగు వర్గాల మీద సానుభూతి. వారిని దోచుకున్న వారిని నరికేయాలన్నట్లుగా వ్యాఖ్యా నాలు. చప్పట్లు. అక్కడ జేరిన జనంలో ఎక్కువగా రిక్షావాళ్ళు, మురామేస్త్రీలు, రోజు కూలీలు ఎక్కువగా ఉన్నారు. ఇంతలో ఓ రిక్షా వాడికి సన్మానం చేశారు. వాడు కూడా చిన్న ఉపన్యాసం ఇచ్చి వాడు రిక్షా కొనుక్కోవడానికి ముందు రిక్షాలు అద్దెకు తిప్పే ఓ ఆసామి చేసే దోపిడీ గురించి చెప్పాడు చప్పట్ల మధ్య సభ ముగి సింది. ఇల్లు చేరాడు సీతాపతి.

❀ ❀ ❀

ఆ రాత్రి ఫోన్ వచ్చింది సీతా పతికి. "అతని బాల్యమిత్రుడు సుందరం ట్రైన్‌లో వస్తున్నట్లు. వీలైతే స్టేషన్‌కి రమ్మనమని సారాంశం.... ఉదయం ఆరింటికి వస్తుంది ట్రైన్. సరే ఉదయమే లేచి మిత్రుడిని తీసుకు రావడం కోసం బయలుదేరాడు. స్కూటర్ ఎంతకీ స్టార్ట్ కాకపోయేసరికి శ్రీమతి "ఊరి వాళ్ళకి పెట్టే బదులు క్రొత్తది కొనుక్కోవచ్చుగా" అంటూ ఛాన్స్ దొరకడంతో దండకం వల్లిం చింది. ఆటోలో స్టేషన్ చేరుకున్నాడు సీతాపతి.

ఆ మిత్రుడో గాంధేయవాది. విజయ నగరం దగ్గర పల్లెటూర్లో హెడ్‌మాస్టర్‌గా చేస్తున్నాడు. పరమ ఛాందసుడు. నిక్కచ్చి మనిషి. కుశల ప్రశ్నలయ్యాక స్టేషన్ బయట కొచ్చారిద్దరు.

ఆటోస్టాండ్ వైపు నడుస్తున్న సీతాపతిని వారించి రిక్షాల వైపు నడిచాడు సుందరం. "ఆటోలు పెరిగాక రిక్షావాళ్ళు బాగా ఇబ్బంది పడుతున్నారోయ్. టైం ఉన్నప్పుడు చవుకగా రిక్షాలో పోతే వాళ్ళకి సాయం చేసినట్లవుతుంది" అంటూ... 'నువ్వు మారవురా' అంటూ అనుస రించాడు సీతాపతి. ఇంటికి బేరం ఆడితే పాతిక రూపాయలు అడిగాడు ఆరిక్షావాడు సుందరాన్ని, చేతుల్లోని రెండు బ్యాగులను చూస్తూ... సీతా పతి ఇల్లు దూరం కాదు. ఆటోవాడే పదిహేను రూపాయలకి వచ్చేస్తాడు. రిక్షాకి పది రూపా యలే ఎక్కువ అదే అనబోయాడు సీతా పతి. పదిహేనుకొస్తావా అన్నాడు సుందరం. "అన్నీ మండిపోతున్నాయి కదా బాబూ ! మాలా టోళ్ళని కూడా బ్రతికించండి. ఇరవై ఇప్పిం చండి" అంటూ బ్యాగులు తీసుకొన్నాడు వాడు.

## గీతలన్నీ కలిసి

రంగుల అర్ణవాలు
అందించిన సౌందర్యాలన్నీ
చిత్రకారుని
కుంచెల నుండి జాలువారి
ఏ అద్భుత కళాఖండాలని
ఆవిష్కరిస్తాయో?
గీతలన్నీ కలిసి
ఉషస్సు పరుచుకున్న ఆకాశమై
విహంగ గీతాలను పలకరిస్తాయో?
మంచు శిఖరాల నుండి రాలే
శ్వేత పుష్పాలై వికసిస్తాయో?
తూర్పు తీరాన
నింగిని స్పర్శిస్తున్న
కెరటాల అధరాలకు సృజిస్తాయో?
అవని ఎదపైన
పచ్చ పచ్చని పైట అంచులవుతాయో?
వసంత ఋతు శోభితమైన
వనలక్ష్మి దరహాస కాంతులౌతాయో?
కొబ్బరాకుల చివర
తొలకరి చినుకుల్లా మెరుస్తాయో?
నింగి కుంకుమని దిద్దుకున్న
సాయం సంధ్యలా ముస్తాబవుతాయో?
వెన్నెలలో తడిసిన
నిశికన్య సౌందర్య రేఖలై తరిస్తాయో?
ఇంద్రధనస్సు వర్ణాలై
ప్రకృతి కాంతకు కొత్త సొగసులద్ది
సృష్టికి ప్రతిసృష్టి చేసి
మనిషి కళ్ళను ధన్యం చేస్తాయో??

– పాతూరి అన్నపూర్ణ

సరే కానీ అంటూ ఎక్కాడు సుందరం సీతాపతి వారినన్తన్నా.... ''బోణి బాగుందిరా'' అంటున్నాడు తోటి రిక్షావాడు. రిక్షా తొక్కుతున్నవాడు నవ్వుకుంటూ "ఏ బండి వచ్చింది బాబు అన్నాడు" "కోణార్క్" చెప్పాడు సుందరం. లేటయ్యింది వెనకాల ఇంకా నాలుగు బళ్ళున్నాయి అను కొంటూ స్పీడుగా త్రొక్కసాగాడు బుర్ర ఊపుకుంటూ... అనవసరంగా ఎక్కువ ఇస్తున్నాంఅన్నాడు ఇంగ్లీషులో సీతాపతి. వాడూ బ్రతకాలిగా' అన్నాడు సుందరం ఆ రిక్షావాడు బుర్ర ఊపడం చూస్తే వాడిని ఎక్కడో చూశానని పిస్తోంది సీతాపతికి. సరే ఇల్లు చేరుకొని ఇరవై రూపాయలు ఇచ్చేశాడు వాడికి సీతాపతి. అప్పుడు గుర్తు వచ్చింది. నిన్న సాయంత్రం సన్మానం చేసింది ఈ రిక్షావాడికే. వాడి ప్రసంగం గుర్తు వచ్చింది. వాడి రిక్షాఓనర్ రిక్షా వాళ్ళనందరిని ఎలా దోచుకున్నాడో చెప్పి దోపిడీ దారుల మీద విరుచుకుపడి చప్పట్లు కొట్టించుకున్నది వీడే "ఓర్నీ..."అని పైకే అనేశాడు సీతాపతి వెళ్లిపోతున్న రిక్షావాడివైపు చూస్తూ....

"క్రొత్త ప్యాసెంజర్‌ను చూసి పది రూపాయల దూరానికి ఇరవైరూపాయలు తీసుకున్న రిక్షావాడు... ఆ రిక్షా వాళ్ళ దగ్గర దోచుకొంటున్న రిక్షా ఓనర్‌ని విమర్శిస్తున్నాడు... అవకాశం వచ్చినచోట ఇద్దరూ దోచుకొంటున్నారు. దొందూదొండే... విప్లవపు రంకెలు వేసే ఆ రిక్షావాడు తన పరిధిలో దొరికింది దోచుకుంటూనే ఉన్నాడు. ఏ స్థాయిలో జరిగినా తప్పు తప్పే. ఈజీమనీకి అలవాటు పడి ఏదో ఒక సాకు చెప్పి అడుక్కొనే ముష్టివాడిది కూడా ఓ రకమైన దోపిడియే. తన అవసరాలను ఇతరుల డబ్బుతో తీర్చుకొనే శ్యాంబాబుది ఘరానా దోపిడి."

సీతాపతికి గతంలో ఒక్కసారి రమేష్ దగ్గర వెయ్యి రూపాయల అప్పు తీసుకొన్నప్పుడు ఆ అప్పు తీరేదాకా స్కూటర్ మానేసి ఆఫీసుకి సైకిల్ మీద వెళ్ళడం, ఖర్చులు తగ్గించుకుని గడిపిన రోజులు గుర్తుకువచ్చాయి."

"ఏం నాయనా ! పది రూపాయలు ఎక్కువ ఇచ్చినందులకు అంత ఆలోచిస్తున్నావు" అని సుందరం పిలవడంతో ఆలోచన మాని లోనికి నడిచాడు సీతాపతి.

"సీతాపతీ.... నీకు చెప్పే గతి" ఎక్కడి నించో పాట వినవస్తోంది.

(57 వ పేజీ తరువాయి....)

నచ్చకపోవచ్చు. అయినా మీరు మర్యాదపూర్వకంగానే వాటికి సమాధానాలు యివ్వాలి. మీరు తీసుకున్న నిర్ణయాలను అంచెలంచెలుగా అమలు చేయండి, ఫరవాలేదు. మీరున్న వాతావరణం, పరిసరాల ప్రభావం అప్పటి అవసరాల ప్రకారం మీ నిర్ణయాలను సముచితరీతిలో మార్చుకోవచ్చు. తప్పులేదు. ఉదాహరణకి మన ప్రభుత్వం మొదట్లో రైతులకు ఉచిత విద్యుత్తు నిస్తాం అని ప్రకటించింది. తరువాత అందరి రైతులకు అలా ఉచిత విద్యుత్తు యివ్వడం సాధ్యపడదని గ్రహించిన ప్రభుత్వం తరువాత తన నిర్ణయాన్ని మార్చుకుంది. సమయానుకూలంగా నిర్ణయాలను మార్చుకోవాల్సి వస్తే మార్చుకోవాలి, తప్పదు.

పంటలు పండని పొలాలను అమ్మివేసి ఆ పైకంతో నివాస యోగ్యమైన ఇల్లు కొనుక్కోవాలనే నిర్ణయం మంచిదే కదా ! ఎక్కడో వున్న పంటలు పండని భూములను విక్రయించడంలో తప్పు లేదు కదా? ఆ సొమ్ముతో వుపయోగకరమైన మరో క్రయం చేస్తున్నాం కదా అనుకోవాలి. క్రయవిక్రయాలన్నీ మానవశ్రేయస్సు నిమిత్తమేనని గ్రహించాలి.

ప్రతీ నిర్ణయం వెనుక వొక పరిధి రేఖ అంటూ వుంటుంది. ఆ నిర్ణీత కాలంలో ఆ పనిని పూర్తి చేయాలి. మీరు వొత్తిళ్ళకు లోనై ఏ నిర్ణయాలు తీసుకోరాదు. మీ సంపూర్ణ మేధో ప్రతిపత్తితో మీ నిర్ణయం వెలుగొందాలి. నిర్ణయం మనస్ఫూర్తిగా ఎవరి ఒత్తిడి లేకుండా ఏ ప్రలోభాలకు లోను కాకుండా తీసుకోవాలి. మీరు తీసుకునే నిర్ణయం యొక్క మంచి చెడ్డలను గురించి ముందుగానే ఆలోచించుకోవాలి. పదిమందీ నడిచే బాటలోనే మీరు నడవండి. కొత్తపుంతలు త్రొక్కకండి. నిర్ణయాల విషయంలో తర్జనభర్జనలను విడనాడండి. మీరింతకాలంగా చేయలేని పనులను ఎందుకు చేయలేకపోయారో కారణాలను తెలుసుకోండి. తొందరపడి ఏ నిర్ణయం తీసుకోకండి. ఎవరితోను అనాలోచితంగా తెగతెంపులు చేసుకోకండి. మీ కోపమే మీకు శత్రువని గ్రహించండి.

అందరినీ కలుపుకుని వెళ్ళండి. ఎవరితోనూ స్పర్ధలు వద్దు. ఇతరులు చెప్పినది మంచి అని మీకు తోస్తే అంగీకరించండి. ఇతరుల సహకారాన్ని కోరే అధికారం మీకు వుంది. సమాజంలో మనగలగాలంటే సహకరించడం, సహకారాన్ని పొందడం అవసరం, మీకు యితరులు ఏమి చేయకూడదని ఆశిస్తారో మీరు దానిని వారికి చేయకుండా వుంటే చాలు !




అనంతపురం ప్రెస్‌క్లబ్‌లో స్పందన (అనంతకవుల వేదిక) ఆధ్వర్యంలో జరిగిన సభలో గంటేడ గౌరునాయుడుకి "ఉమ్మిడిశెట్టి సాహితీ అవార్డు" ప్రదానం చేస్తున్న అవార్డు వ్యవస్థాపకులు ప్రముఖ కవి శ్రీ రాధేయ తదితరులు చిత్రంలో ఉన్నారు.